TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 59 | 17 గురువారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

‘మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?’

పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్ఓసీ ఆరోపణ

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు హరీశ్‌రావు మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని ప్రశ్నించారు. “అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?” అని హరీశ్‌రావును ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

...మిగతా 2 లో...



లండన్ ‘ది షార్డ్’ వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

- లండన్ లో ఉన్న విజయ్ ని చూసేందుకు వేచిచూసిన వందలాది మంది అభిమానులు
- భద్రతా కారణాలతో కార్య క్రమాన్ని రద్దు చేసిన లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు
- ఈరోజు భారత్ కు తిరిగి రానున్న విజయ్


తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ని చూసేందుకు లండన్‌లోని అత్యంత ఎత్తైన భవనం ‘ది షార్డ్’ వద్ద నిన్న వంద లాది మంది అభిమానులు భారీగా గుమి గూడారు. అయితే, అత్య ధిక జనసం దోహం కారణంగా భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని లండన్ మెట్రో పాలిటన్ పోలీసులు హెచ్చరించడంతో ఆ కార్యక్రమాన్ని నిర్వాహకులు రద్దు చేశారు. గంటల తరబడి వరుసల్లో వేచి ఉన్న అభిమా నులకు ఈ నిర్ణయం తీవ్ర నిరాశను మిగిల్చింది.

...మిగతా 2 లో...

22ఏ భూములపై గుడ్‌న్యూస్...

సీఎం రేవంత్ కీలక హామీలు

- 22ఏ సమస్యల్లో 12 అంశాలను గుర్తించినట్లు సీఎం వెల్లడి
- యూఎల్‌సీ భూములపై త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని ప్రకటన
- పెండింగ్ రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరిస్తామని హామీ
- పారపాటున 22ఏలో చేరిన భూములు తొలగిస్తామని భరోసా
- క్రమబద్ధీకరించిన, వేలం భూములకు 22ఏ నుంచి విముక్తి కల్పిస్తామన్న రేవంత్



22ఏ భూముల సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. 22ఏ సమస్యల్లో 12 రకాల అంశాలను గుర్తించామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తెలిపారు. యూఎల్‌సీ భూముల విషయంలో త్వరలో కొత్త విధానం తీసుకొస్తామని చెప్పారు.అధీకృత లేఅవుట్లలో పెం డింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను వారంలో పరిష్కరి స్తామని సీఎం ప్రకటించారు. హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతులు ఉన్న లేఅవుట్ల రిజిస్ట్రేషన్లు కూడా చేస్తామన్నారు.ఇకపై 22ఏ జాబితాలో భూమిని చేర్చడం, తొలగించడం కోసం స్పష్టమైన నిబంధనలు తీసుకొస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. పొర పాటున వ్యక్తి గత భూములు 22ఏ జాబితాలో చేరితే కలె క్టర్లు, ఆర్డీవోలు వాటిని తొల గించేలా చర్య లు తీసుకుం టామ న్నారు.

...మిగతా 2 లో...

ఓటుకు నోటు కేసు...

రేవంత్ రెడ్డి, సండ్ర పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ



పిటిషన్లపై విచారణ జరిపిన సీజేఐ ధర్మాసనం ఈ అంశంపై విచారణ జరిపే పరిధి ఏసీబీకి లేదన్న పిటిషనర్ల తరపు లాయర్లు నాటి నిబంధనల ప్రకారం ఈ అంశాన్ని ఎన్నికల ప్రక్రియగానే చూడాలని వాదన

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ‘ఓటుకు నోటు’ కేసుపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం (జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనా) విచారణ జరిపింది.తమపై నమోదైన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు చట్టపరంగా చెల్లదని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారం ముమ్మాటికీ ప్రజాప్రాతినిధ్య/ఎన్నికల నిబంధనలకు సంబంధించిందని, దీనిపై దర్యాప్తు చేసే అధికారిక పరిధి ఏసీబీకి లేదని స్పష్టం చేశారు. 2015లో కేసు నమోదైన నాటికి అమల్లో ఉన్న చట్టాలను ప్రస్తావిస్తూ... నాటి నిబంధనల ప్రకారం లంచం ఇవ్వడం/తీసుకోవడం అనే ప్రక్రియను ఎన్నికల కేసుగా చూడాలి తప్ప, అవినీతి నిరోధక చట్టం కింద నేరంగా పరిగణించలేమని న్యాయవాదులు వాదించారు.గతంలో ఈ కేసును సమగ్రంగా విచారించిన ధర్మాసనంలోని ఒక న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో, ప్రస్తుత నూతన త్రిసభ్య ధర్మాసనం విచారణను మొదటి నుంచి చేపట్టింది. ఇరుపక్షాల ప్రాథమిక వాదనలను విన్న ధర్మాసనం, తదుపరి తుది విచారణ తేదీని త్వరలోనే సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ద్వారా ఖరారు చేయనున్నట్లు వెల్లడించింది.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

- రేవంత్ రెడ్డి, మహేశ్ గౌడ్ మధ్య పూర్తి సమన్వయం ఉందన్న శ్రీధర్ బాబు
- రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందని వ్యాఖ్య
- అసెంబ్లీని సుదీర్ఘంగా నిర్వహించడం బీఆర్ఎస్ నేతలకు నచ్చదని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమ పరిపాలనా, రాజకీయ సమ న్వయం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒకే దిశలో పయని స్తున్నాయని, రాబోయే ఎన్నికల్లో వీరిద్దరి నాయకత్వంలోనే కాంగ్రెస్ పార్టీ తెలం గాణలో తిరిగి ఘన విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ అసెం బ్లీలో చర్చించాలనే తాము భావించామని... అయితే సభకు ముఖం చాటేసే వ్యూహంతోనే కావాలని గందరగోళం సృష్టించి వారు సభ నుంచి సస్పెన్షన్‌కు గురయ్యారని ఆరోపించారు.

...మిగతా 2 లో...


శరత్‌చంద్ర రచనలు చదవండి..

యువతకు ప్రధాని పిలుపు...

- ప్రఖ్యాత బెంగాలీ రచయిత శరత్‌చంద్రకు ప్రధాని మోదీ నివాళి
- 150వ జయంతి సందర్భంగా రచయితను స్మరించుకున్న ప్రధాని

ప్రముఖ బెంగాలీ రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి శరత్‌చంద్ర ఛటోపాధ్యాయ 150వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ప్రధాని సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. శరత్‌చంద్ర సాహిత్య వైభవాన్ని, సామాజిక సంస్కరణల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని స్మరించుకున్నారు.శరత్‌చంద్ర రచనలు కేవలం బెంగాలీ భాషకే పరిమితం కాలేదని, దేశంలోని అన్ని ప్రాంతీయ భాషలతో పాటు పలు విదేశీ భాషల్లోకి కూడా అనువాదమయ్యాయని ప్రధాని పేర్కొన్నారు. 19వ శతాబ్దపు భారతదేశాన్ని, ముఖ్యంగా గ్రామీణ బెంగాలీ సామాజిక పరిస్థితులను ఆయన తన రచనల్లో అత్యంత వాస్తవికతతో ఆవిష్కరించారని కొనియాడారు.

- ఆయన రచనలు సామాజిక సంస్కరణ, మహిళా హక్కులకు అద్దం పట్టాయన్న మోదీ



...మిగతా 2 లో...



సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

- సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్ట్రం వేర్వేరు వేర్లతో వేడుకలు
- కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ
- రాష్ట్రంలో ‘ప్రజా పాలన దినోత్సవం’గా నిర్వహణ
- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షంలో రాష్ట్ర వేడుకలు

హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

...మిగతా 2 లో...

అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్



- ఒక్క గజం భూమి ఎక్కువ ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని సవాల్
- గుంపు మేస్త్రీ, గుంటనక్క కలిసే ఉన్నారని కవిత విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన భూ ఆరోపణలపై తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తీవ్రంగా స్పందించారు. తన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తుల కంటే ఒక్క గజం భూమి అదనంగా ఉన్నట్లు నిరూపించినా, ఆ భూమిని ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె సవాల్ విసిరారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి తన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేశారని, ఆయన మాటలపై తమకు విశ్వాసం లేదని స్పష్టం చేశారు.ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆమె డిమాండ్ చేశారు.

...మిగతా 2 లో...

TGTEL/26/A5513
వార్త దీపిక

ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వార్త దిపీక న్యూస్ :

స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 47వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకుని బుధవారం మంథని డిపో వద్ద ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో సెక్రటరీ రాపెల్లి రాజయ్య అధ్యక్షత వహించగా డిపో అధ్యక్షులు పల్లెర్ల ఆంజనేయులు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా నాయకులు బూడిద గణేష్ మాట్లాడుతూ 1971 సెప్టెంబర్ 16వ తేదీన స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘాన్ని స్థాపించడం జరిగింది అన్నారు. ఆ రోజుల్లో కార్మిక వర్గం అంతా రెండు శతృ వర్గాలుగా చీలిపోయిందని, కార్మికులను ఐక్యం చేసి, హక్కులు సాధించటం కోసమే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేశారని చెప్పారు. ఆ క్రమంలోనే అనేక సందర్భాల్లో అన్ని సంఘాలను ఐక్యం చేసి, ఐక్య పోరాటాలు నిర్వహించడం జరిగిందని, కార్మికుల హక్కుల సాధన కోసం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిరంతరం కార్మికులను చైతన్యం చేయడంతో పాటు, కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తోందని చెప్పారు..ఇటీవలి కాలంలో కార్మికులపై యాజమాన్యం విపరీతమైన పని భారాన్ని పెంచుతుందని, డ్యూటీలకు ఓటి తగ్గిస్తోందని, రెండు రోజుల పని దినాలు కలిగిన డ్యూటీలను ఒకరోజుగా మార్చి వేస్తోందని,ఉన్న సర్వీసులకు అదనపు కిలోమీటర్లు జోడిస్తుందని, కార్మికులకు నష్టం చేసే విధానాలను యాజమాన్యం అనుసరిస్తుందని ఆయన మండిపడ్డారు. యాజమాన్యం పనిభారాలను ఉపసంహరించుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడ బోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వేల్పుల సురేష్ పాల్గొన్నారు.



ప్లాస్టిక్ రహిత మంథనికి ప్రజలు సహకరించాలి

-మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

-5వ వార్డులో వార్డు సందర్శన కార్యక్రమము

వార్త దిపీక న్యూస్ :

పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత మంథనికి ప్రజలు సహకరించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా బుధవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు కూచిరాజ్‌పల్లి లోని బీసీ కాలని, ఎస్సి కాలని,డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతలలో, శ్రీరామ్ నగర్ లోని పలు వీధులలో రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్త, మురికి కాలువల్లోని వ్యర్థాలు, పెరిగిన గడ్డి, పిచ్చి మొక్కలను మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ , స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్ మనోహర్ తో కలిసి పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకంగా శుభ్రత పనులు చేపించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అలాగే వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహించే భోజన కార్యక్రమాలలో ప్లాస్టిక్ పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదన్నారు.వాటికి బదులుగా మోదుగు ఆకులతో తయారు చేసిన విస్తర్లు, పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలి. ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్లు తదితర ప్లాస్టిక్ చెత్తను వినియోగించినట్లయితే, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది ఆ చెత్తను తీసుక వెళ్లారని తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు ప్లాస్టిక్ నివారణ చర్యల్లో భాగస్వాములై, ప్లాస్టిక్ రహిత మంథనిని నిర్మించేందుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



గంగాపురిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

వార్త దిపీక న్యూస్ : :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాపురి గ్రామ ప్రజలు, మహిళలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



అంతా అబద్ధం.. రేవంత్ రెడ్డి ఆరోపణలకు కవిత కౌంటర్

మొదటిపేజీ తరువాయి

కేవలం తనపైనే కాకుండా, అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రస్తావించిన 'గుంటనక్క'తో పాటు కేసీఆర్ ఫాంహౌస్‌లోని సీఎం గూఢచారి, నవీన్ రావు, కొండల్ రావు, గంగుల కమలాకర్, ఎర్రబెల్లి దయాకర్ రావు, జగదీశ్ రెడ్డి, రామేశ్వర్ రావు, ప్రతిమ శ్రీనివాస్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులందరి భూములపై సమగ్ర విచారణ జరిపించాలని కవిత డిమాండ్ చేశారు.'గుంపు మేస్త్రీ – గుంటనక్క' ముమ్మాటికీ కలిసే ఉన్నారని ఈ సందర్భంగా కవిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కానీ, ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించిన దానికంటే గజం భూమి అదనంగా ఉన్నా ప్రభుత్వానికే అప్పగిస్తానని ఆమె పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు, కవిత సవాల్‌తో రాష్ట్ర రాజకీయాల్లో భూముల వివాదం మరింత వేడెక్కింది.

'మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'.. పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శలు

వార్త దిపీక న్యూస్ :

మంథని పట్టణంలోని నడివీధిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామడుగు ప్రభాకర్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామ ర్శించారు. అదేవిధంగా మంథని పట్టణంలోని అనారోగ్యంతో బాధపడు తున్నా దంతాలపల్లి గ్రామానికి చెందిన భీఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల సతీష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. మంథని మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగానం కళాకారుడు గడ్డం లక్ష్మయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చిందు యక్షగానం వంటి తెలంగాణ జానపద కళలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారుల పాత్ర ఎంతో గొప్పదని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కళాకారులు తమ జీవితాలను కళకు అంకితం చేసి మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని అన్నారు. గడ్డం లక్ష్మయ్య త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



22ఏ భూములపై గుడ్‌న్యూస్...

సీఎం రేవంత్ కీలక హామీలు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం క్రమబద్ధీకరించిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. జీవో 166, జీవో 59, జీవో 58 కింద క్రమబద్ధీకరించిన భూములకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. వేలంలో కొనుగోలు చేసిన భూములు, బ్యాంకుల్లో తనఖా పెట్టి వేలం వేసిన భూములను కూడా 22ఏ జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు. ధరణి వ్యవస్థపై గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సీఎం విమర్శించారు. నీటి ప్రాజెక్టుల తర్వాత కేసీఆర్ దృష్టి భూములపై పడిందని ఆరోపించారు. భూదోపిడీ ఆలోచనల నుంచే ధరణి పుట్టిందన్నారు. కేసీఆర్, సోమేశ్‌కుమార్ కలిసి ధరణిని రూపొందించారని చెప్పారు.ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టిందన్న ఆరోపణలపైనా రేవంత్ స్పందించారు. అసలు వివాదం 3.73 లక్షల ఎకరాల ప్రైవేట్ పట్టా భూముల గురించేనన్నారు. వాటిని చూపించి కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారంటూ ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.హైకోర్టు ఆదేశాల మేరకు 2025లో నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచామని సీఎం తెలిపారు.

లండన్ 'ది షార్డ్' వద్ద సీఎం విజయ్ ఈవెంట్ రద్దు... తీవ్ర నిరాశలో అభిమానులు

మొదటిపేజీ తరువాయి

"శాంతిభద్రతలు, ప్రజా భద్రత దృష్ట్యా ముందస్తు అనుమతి లభించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి బృందానికి చెందిన ప్రతినిధి మైక్‌లో ప్రకటించారు. "తమిళనాడులో చూసే జనసందోహంతో పోలిస్తే ఇది చాలా తక్కువే అయినప్పటికీ, భద్రత పరంగా పోలీసుల నిర్ణయం సహేతుకమైనదే. కానీ గంటల తరబడి హోటల్ బయట వేచి ఉన్న అభిమానులకు నిరాశ తప్పలేదు" అని ఒక యువ అభిమాని పేర్కొన్నారు.మరోవైపు, తమిళనాడును ఆసియాలోనే అధునాతన తయారీ, సాంకేతిక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా విజయ్ నేతృత్వంలోని బృందం బ్రిటన్ పర్యటన చేపట్టింది. ఈ పర్యటనలో భాగంగా రూ. 12,300 కోట్ల విలువైన ఒప్పందాలపై సంతకాలు జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో దాదాపు 9,400 కంటే ఎక్కువ ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభించనున్నాయనే అంచనాలు ఉన్నాయి. తన యూకే పర్యటనను ముగించుకుని విజయ్ ఈరోజు భారత్‌కు చేరుకోనున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని ఆ ఇద్దరూ మళ్లీ అధికారంలోకి తెస్తారు

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేతలకు శాసనసభ ప్రజాస్వామ్య నియమావళి, సభ నిర్వహణ అస్సలు నచ్చవని విమర్శించారు. తమ పదేళ్ల పాలనలో అసెంబ్లీని అతి తక్కువ రోజులు నడిపిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా సుదీర్ఘంగా సభను నిర్వహిస్తుంటే తట్టుకోలేక పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. సభాపతి స్థానాన్ని అవమానిస్తూ, విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలిచేందుకు బీఆర్ఎస్ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలిచేస్తోందని శ్రీధర్ బాబు దుయ్యబట్టారు.

శరత్‌చంద్ర రచనలు చదవండి.. యువతకు ప్రధాని పిలుపు...

మొదటిపేజీ తరువాయి

నేటికీ ఆయన రచనలు విశేష ఆదరణ పొందడానికి ఇదే ప్రధాన కారణమని వెల్లడించారు.కేవలం రచయితగానే కాకుండా, సామాజిక సంస్కరణలు, మహిళా హక్కులు, జాతీయవాదం పట్ల శరత్‌చంద్ర ఛటోపాధ్యాయ ప్రదర్శించిన నిబద్ధత ఎంతో స్ఫూర్తిదాయకమని మోదీ ప్రశంసించారు. భావితరాల యువత ఆయన రచనలను మరింత ఎక్కువగా చదవాలని ఈ సందర్భంగా ప్రధానమంత్రి పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించనున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

TGTEL/26/A5513 వార్త దీపిక

బిల్డింగ్ లు కూల్చకుండా రోడ్డు వేద్దామంటే..

స్థానిక ఎమ్మెల్యే అన్ని బిల్డింగ్ లు కూల్చాలంటున్నారు..

80 అడుగుల రోడ్డు కోసం 180 భవనాల కూల్చివేత అవసరమా..

కోట్లలో నష్టపరిహారం చెల్లించడం సాధ్యమా..

కూల్చివేతలు లేకుండా బైపాస్ రోడ్డు అభివృద్ధి చేస్తాం

బై పాస్ రోడ్డులో పర్యటించిన జగ్గారెడ్డి





సంగారెడ్డి, సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పర్యటించారు. బసవేశ్వర విగ్రహం నుంచి ఎల్ఐసీ కార్యాలయం వరకు హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి కాలినడకన రోడ్డును పరిశీలించారు. బైపాస్ రోడ్డుపై ప్రస్తుతం ఉన్న రహదారి విస్తీర్ణాన్ని మూలమూలన అధికారులతో కొలతలు తీయించారు. రోడ్డు అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. రూ.18 కోట్ల నిధులు తీసుకొచ్చి రోడ్డు పనులు చేస్తుంటే , స్థానిక ఎమ్మెల్యే మాత్రం ఇంట్లో కూర్చొని అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు. హెచ్ఎండీఏ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పనులు నిలిచిపోయాయన్నారు.విజిలెన్స్‌కు కూడా ఫిర్యాదులు చేస్తున్నారు. దీని వల్ల పనిచేయాల్సిన అధికారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. బైపాస్ రోడ్డు అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యేకు నిజంగా 80 అడుగుల రోడ్డు అవసరమని భావిస్తే, ప్రజల మధ్యకు రావాలని, బైపాస్ రోడ్ లో ప్రజల వద్దకు వచ్చి కూల్చివేతలపై స్పష్టంగా మాట్లాడాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఆస్తి నష్టం కలిగించడం కాకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా రహదారి విస్తరణ చేపట్టడం తన ఉద్దేశ్యం అన్నారు.

పిహెచ్ఎన్ సబ్ సెంటర్‌లో ఇమ్యూనైజేషన్ సెషన్‌ను పర్యవేక్షణ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజారెడ్డి

వరంగల్, సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి కేశవాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు . రికార్డు లను పరిశీలించారు, అన్ని జాతీయ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. తదనంతరం పిహెచ్ సి పరిధిలోని లక్ష్మీపురం సబ్ సెంటర్‌లో నిర్వహించిన ఇమ్యూనైజేషన్ సెషన్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్‌కు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లు సెషన్ నిర్వహణను పరిశీలించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అర్హులైన చిన్నారులు గర్భిణీలందరికీ నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వ్యాక్సిన్లు అందేలా చర్యలు తీసుకోవాలని, సెషన్‌కు ముందుగా డ్యూ లిస్ట్ ప్రకారం లబ్ధిదారులను మొబిలైజ్ చేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు.





రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం..!

రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశానికి నూతన దిశ

దేశ ఐక్యత కోసం కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర

1,500 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర పూర్తి చేసిన కాటూరి వెంకటేశ్వర్లుకు ఘన స్వాగతం

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నీలం మధు ముదిరాజ్





పటాన్ చెరు, సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

భారతదేశం కోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న గాంధీ కుటుంబం వారసుడు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పాదయాత్ర చేపట్టడం గొప్ప విషయమని ప్రతి కార్యకర్త రాహుల్ ను ప్రధాని చేసేందుకు కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. దేశ ఐక్యత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధి లక్ష్యంగా కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కొనసాగుతున్న జాతీయ పాదయాత్ర బుధవారం పటాన్‌చేరు నియోజకవర్గానికి చేరుకుంది. ప్రకాశం జిల్లాకు చెందిన న్యాయవాది, సామాజిక కార్యకర్త కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పాదయాత్రకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముత్తంగి పుట్టి రింగ్ రోడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ముత్తంగి డివిజన్ పరిధిలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వర్లును శాలువాతో సత్కరించి అభినందించారు. దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు భరోసా, మహిళలకు సమాన అవకాశాలు, పేదలకు సామాజిక భద్రత, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆలోచనలతో ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సోదరభావం, సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వేల కిలోమీటర్లు కాలినడకన ప్రయాణించడం సాధారణ విషయం కాదని, ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే సంకల్పంతో ఇంత సుదీర్ఘ ప్రయాణాన్ని చేపట్టిన కాటూరి వెంకటేశ్వర్లును అభినందిస్తున్నామన్నారు. ఎండ, వర్షం, అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ పాదయాత్రను కొనసాగించడం గొప్ప విషయమని కొనియాడారు.దేశంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి, కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, దస్తగిరి, మన్నే రాఘవేంద్ర, సంపత్ రెడ్డి, నారాయణదాసు, మణికంఠ, సందీప్ గౌడ్, మాజీ సర్పంచులు రాజి రెడ్డి, సుంకరి రవీందర్, జగన్, సీనియర్ నాయకులు ముత్తంగి అశోక్, మధు పంతులు, గడ్డ యాదయ్య, షాపురం నరసింహారెడ్డి, రుద్రారం లక్ష్మారెడ్డి , దండోరా నర్సింహ, గోపాలకృష్ణ, లక్దారం లక్ష్మ రెడ్డి, సంజీవ, సందీప్ యాదవ్, మైలారం శ్రీను, పాండు, శంకర్, ప్రకాష్ రాథోడ్, ప్రవీణ్, రంజిత్, రాజ్ గోపాల్, కాంగ్రెస్ నాయకులు శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైద్యుల కోసం రోగులు పడిగాపులు..!

తాండూర్ సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండల సిహెచ్ సి ప్రభుత్వ వైద్యశాలలో సమయానికి డాక్టర్లు రాకపోవడంతో రోగులు ఇబ్బందికి గురి అవుతున్నారు, ఉదయాన్నే వచ్చి వరుసలో పిల్లలు, మహిళలు, వృద్ధులు బెంచీలపై పడిగాపులు కాస్తున్న సమయానికి డాక్టర్లు రాక గంటల తరబడి ఎదురు చూడవలసి వస్తుంది. పేద, మధ్యతరగతి గురించి ప్రభుత్వము కోట్లాది రూపాయలు వెచ్చించి ఎంతగానో వైద్య పరికరాలు మందులు అందించిన, క్షేత్రస్థాయిలో వైద్యులు సమయానికి సహకరించక వారి నిర్లక్ష్యంతో పేద మధ్యతరగతి వారికి వైద్యం అందక ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లలేక ప్రాణాల మీదకు తెచ్చుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వ్యవస్థలో కూడా డాక్టర్లు లేకపోవడం" మా వంటి వారి ప్రాణాలు కోల్పోయిన తర్వాత డాక్టర్లు వస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లవలసిందిగా విన్నవించుకుంటున్నారు. కావున ఉన్నతాధికారులు పర్యవేక్షించి ఇలాంటి పొరపాటు కాకుండా సమయానికి రోగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు చర్య తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.




పట్టపగలే తాళం పగలగొట్టి ఇంట్లో చోరీ

తాండూరు నడి బొడ్డున వరుస చోరీలు

తాండూర్ సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

వికారాబాద్ జిల్లా తాండూర్ మండల పరిధిలోని వరుస చోరీలు కలకలం రేపుతున్నాయి. దొంగతనాలు వరుసగా జరుగుతూ ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కేవలం 10 రోజుల వేవదలోనే నాలుగు చోరీలు ఘటన చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. తాజాగా బుధవారం పట్టపగలే మరోచోరి జరగడంతో ప్రజల్లో ఆందోళన మరింత పెరిగింది. కోకట్ రోడ్డు మార్గంలోని అయ్యప్ప నగర్ లో బుధవారం ఈ ఘటన చోటుచేసుకుంది ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి సుమారు 10 తులాల బంగారు ఆభరణాలతో పాటు మూడు లక్షల నగదు అపహరించినట్లు బాధితులు అయ్యన్న మల్లేశ్వరి తెలిపారు. భర్త అయ్యన్న కోకట్ బ్రిడ్జి సమీపంలో టీ కొట్టు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తుంటారు. మల్లేశ్వరి మధ్యాహ్నం వారికి భోజనాన్ని అందించడానికి వెళ్లిన సమయాన్ని చూసి దుండగులు ఇంత ఘాతుకానికి పాల్పడ్డారు. ముఖ్యంగా తమ కుమార్తె కాలేజీ ఫీజు చెల్లించేందుకు దాచుకున్న నగదు మూడు లక్షల రూపాయలు చోరీకి గురి కావడంతో బాధిత కుటుంబం కన్నీరుగా విలపిస్తున్నారు. చోరీ విషయం తెలుసుకున్న వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు, ఘటన స్థలానికి సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై విఠల్ రెడ్డి చేరుకొని వివరాలు సేకరించారు ఇంటిని పరిశీలించి చోరీని పరిశీలిస్తూ ఆధారాల కోసం పోలీసులు



దర్యాప్తు చేస్తున్నారు.

హిందూ కేంద్ర ఉత్సవ సమితి వారి విజ్ఞప్తి

తాండూర్ సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ నగరంలో వినాయక చవితి సందర్భంగా వందలాది వినాయక మండపాలను ఏర్పాటు చేసున్నారు. వారికి కేటాయించిన నంబర్లను ఆ కమిటీ వారు వచ్చి నంబర్లను తీసుకువెళ్లాల్సిందిగా సూచించారు. భక్తులు ఐదు రోజులు భక్తిశ్రద్ధలతో వినాయకుని ఈ నెల 18 శుక్రవారం నిమజ్జనానికి సిద్ధమవుతారు అందులో భాగంగా హిందూ ఉత్సవ కేంద్ర సమితి వారి సూచన,ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, ఒకరికి ఒకరు సహకరిస్తూ మధ్యాహ్నం వరకు మహా ప్రసాద వితరణలు ముగించుకొని, నాలుగు గంటల వరకు స్వామివారి లడ్డుల ను వేలం పాడుకొని ఆరు గంటల వరకు వినాయకుల నిమర్జనం ఊరేగింపున ప్రారంభించుకున్నట్లయితే భక్తులందరికీ ఈ శోభాయాత్రను తిలకించే అవకాశం ఉంటుంది. వరకు అన్ని వినాయకుల నిమర్జనం నిర్వహించాలని సవినయంగా తాండూరు వినాయకుల ఉత్సవాలను నిర్వహిస్తున్నటువంటి కమిటీలకు శ్రీకాంత్ రెడ్డి హిందూ ఉత్సవ కేంద్ర సమితి విన్నవించుకోవడం జరిగింది.



TGTEL/26/A5513 వార్త దీపిక

లోధా సామాజిక వర్గం స్థితిగతుల పరిశీలన

రాష్ట్ర బీసీ కమిషన్ క్షేత్రస్థాయి విచారణ

నారాయఖేడ్, సెప్టెంబర్ 16, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో లోధ్ /లోదా సామాజిక వర్గం ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యా, వృత్తి, జీవన పరిస్థితులను తెలుసుకునేందుకు బుధవారం సిర్గాపూర్ మండల పరిధిలోని కడప్పల్ గ్రామం రైతు వేదికలో, నిజాంపేట్ గ్రామం విచారణ నిజాంపేట్ లోని రైతు వేదిక లలో క్షేత్రస్థాయి విచారణ నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి. నిరంజన్. కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాలలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, లోధా సామాజిక వర్గ ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ లోధా సామాజిక వర్గానికి చెందిన ప్రజలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలని కోరుతూ గత కొన్ని సంవత్సరాలుగా కమిషన్‌కు వినతులు అందుతున్నాయని లేదా వసతులపై తెలుసుకున్నారు. స్వాతంత్ర్యం అనంతరం, నిజాం సంస్థానం భారతదేశంలో విలీనమైన తరువాత ఈ సామాజిక వర్గానికి సంబంధించిన వివరాలు, ఆధారాలను సరైన రీతిలో సమర్పించడంలో లోపాలు ఉన్నాయన్న అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.క్షేత్రస్థాయి విచారణలో భాగంగా లోధా సామాజిక వర్గ ప్రజల కుటుంబ పరిస్థితులు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వృత్తులు, జీవన విధానం, పిల్లల విద్య తదితర అంశాలను నమోదు చేసుకుంటున్నట్లు చైర్మన్ తెలిపారు. విచారణ అనంతరం సమగ్ర సమాచారాన్ని క్రోడీకరించి ప్రభుత్వానికి, సంబంధిత శాఖలకు నివేదిక సమర్పిస్తామని చెప్పారు.పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం ద్వారా కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2021 నుంచి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ.డబ్ల్యూ.ఎస్ కోటా లో 10 శాతం రిజర్వేషన్ అమల్లో ఉందని, అర్హులైన వారు ఈ అవకాశాన్ని



వినియోగించుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ ఉమాహారతి మాట్లాడుతూ లోధా సామాజిక వర్గ ప్రజలు తమ సమస్యలను, స్థితిగతులను విచారించడానికి బీసీ కమిషన్ రావడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని, లోధా సామాజిక వర్గం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చి ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకుని అర్హత మేరకు లబ్ధి పొందాలని సూచించారు. కొత్త పింఛన్లకు అర్హులైన వారు దరఖాస్తులు సమర్పించాలని, ఇందుకోసం సిబ్బంది, ఇంటింటికీ వెళ్లి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, డీఎస్పీ, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో, సర్పంచ్‌లు , లోధా సామాజిక వర్గ పెద్దలు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపం సందర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 16, వార్త దిపీక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డు రెడ్డి కాలనీలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. వినాయక చవితి సందర్భంగా భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్న త్రిశూల్ యూత్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ లు రాజేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి , జీవీ శ్రీనివాస్, విఠల్, శ్రవణ్ రెడ్డి, లాడే బాలు , స్థానిక నాయకులు, యువకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే... జగ్గారెడ్డి పని..!

బైపాస్ రోడ్డు ప్రయాణంలో ప్రజల ఇబ్బందులు

50 ఫీట్ల రోడ్డుతో ఎవ్వరికి ఉపయోగం

మాటలోద్దు... రోడ్డు, అభివృద్ధి చేయండి

ముగ్గురు సీఎంలు మారిన రాజీవ్ పార్క్ ఎందుకు బాగు చేయలేదు...?

జగ్గారెడ్డి పై మాజీ సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి ఫైర్

సంగారెడ్డి, సెప్టెంబర్ 16, వార్త దిపీక న్యూస్ :

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి బైపాస్ రోడ్డు అభివృద్ధి విషయంలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే అసలు ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నంలా కనిపిస్తున్నాయని మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి అన్నారు. బైపాస్ రోడ్డు విషయంలో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే పై చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, రామప్ప, కౌన్సిలర్ లు పొన్న రాజేందర్ రెడ్డి, శ్రీకాంత్ మీడియా తో మాట్లాడారు. వ్యక్తిగత విమర్శలు, అనవసర ఆరోపణలు కాకుండా సంగారెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడితే ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని సవాల్ చేశారు. బైపాస్ రోడ్డుపై ప్రతిరోజూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు మాజీ ఎమ్మెల్యేకు తెలియదా..? గుంతలు, ట్రాఫిక్ సమస్యలు, నెమ్మదిగా సాగుతున్న పనులతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బైపాస్ రోడ్డు పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలన్నదే ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ డిమాండ్ అని పేర్కొన్నారు. 50 అడుగుల రోడ్డుతో సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందా? లేక భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని 80 అడుగుల ఉన్న చోట 80. అడుగులు 60 అడుగులు ఉన్న



చోట 60 అడుగుల రోడ్డును నిర్మించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలా? అనేది ప్రజలే ఆలోచించాలని కోరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టంగా చెబుతున్నది ఒక్కటే ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్డు నిర్మాణం జరగాలి. భవిష్యత్‌లో మళ్లీ రోడ్డు విస్తరణ అవసరం రాకుండా ఇప్పుడే సరైన ప్రణాళికతో పని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ లు ,లాడే మల్లేశం, నవీన్, సురేష్, కసిని శ్రీకాంత్, విఠల్, వజిత్ తదితరులు ఉన్నారు.



గణనాథుని సన్నిధిలో భక్తి స్వరాలు

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో భజనలు

సంగారెడ్డి, సెప్టెంబర్ 16, వార్త దిపీక న్యూస్ :

సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక భజన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రెండో రోజు ఉత్సవాల్లో భాగంగా వినాయకుని సన్నిధిలో నిర్వహించిన భజన కార్యక్రమంతో పట్టణంలోని మంజీరా నగర్ మెయిన్ రోడు భక్తిమయంగా మారింది. సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథునికి నైవేద్యం సమర్పించిన కమిటీ సభ్యులు అనంతరం భవాని భజన మండలి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో స్వామివారిని కొలిచారు. గణపతి నామస్మరణతో మార్మోగగా, భక్తులు ఆధ్యాత్మిక భావనలో మునిగిపోయారు. చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా భజన కార్యక్రమంలో పాల్గొని గణనాథుని కృపకు పాత్రులయ్యారు. భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ భజన కళాకారులు శాంతి కుమార్, శ్రీశైలం, నర్సింలు, మహేష్, కమిటీ సభ్యులు మాణిక్ ప్రభు, దత్తాత్రి, సాయినాథ్, శ్రీశైలం, పెంటయ్య, సురేష్, ఆంజనేయులు, రాము, శేఖర్, రమేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ పద్ధతిలో గణనాథుని శోభాయాత్ర

తాండూర్, సెప్టెంబర్ 16 వార్త దిపీక న్యూస్ :

తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో ప్రథమ పూజ నిర్వహించినటువంటి గణనాథుని సాంప్రదాయ పద్ధతిలో ఎడ్ల బండి పైన ఊరేగింపు చేస్తూ శోభయాత్రను కొనసాగించారు. పర్యావరణ పరిరక్షణకు కాపాడుతూ ఎలాంటి డిజె సౌండ్ లేకుండా ప్రజలు గణనాథుని భక్తి పాటలు, భజన బృందాలచే భజనలు, ప్రజల జై జై నినాదాల చేస్తూ ముందుకు సాగడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షురాలు తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజా బాల్ రెడ్డి, కార్యదర్శి బిర్కెట్ రఘు, కౌన్సిలర్ రాజు గౌడ్, అధికార ప్రతినిధి పర్యాద రామకృష్ణ గారు, హిందూ ఉత్సవ సమితి సభ్యులందరూ పాల్గొన్నారు.



పందులపల్లి గ్రామంలో భూ సమగ్ర రీ సర్వే ప్రారంభం

వార్త దిపీక న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ సమగ్ర రీ సర్వే కార్యక్రమాన్ని మంథని మండలం పందులపల్లి గ్రామంలో బుధవారం ప్రారంభించారు. మంథని మండల సర్వేర్ రాజశేలను అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, నాగారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ శ్రీదేవి సత్యనారాయణ రెడ్డి, కన్నాల గ్రామ ఉప సర్పంచ్ దివ్య సంజీవరెడ్డి, కన్నాల గ్రామ జిపిఓ సతీష్ అధికారులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

-హోమాన్ని నిర్వహించిన మహావాది జలజ సత్యనారాయణ దంపతులు

-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

వార్త దిపీక న్యూస్ :

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట వీధిలో గణపతి హోమం కార్యక్రమాల్గొన్నారు. చతుర్థి దీక్ష తీసుకున్న అనంతరం ఉద్యాపన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంథనిలో అతి పురాతనంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తూ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని ఆలయ కమిటీ నిర్వాహకులు మహావాది దయానంద్ పేర్కొన్నారు. దయానంద్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయి.





సర్పంచులను సన్మానించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

వార్త దిపీక న్యూస్ :

మంథని, మల్హర్‌రావు మండలాలకు చెందిన పలువురు నూతన సర్పంచులను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. మొట్టమొదటిసారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మంథనికి విచ్చేసిన సందర్భంగా పెద్దతుండ్ల సర్పంచ్ బండారి నర్సింగ రావు, పుట్టపాక సర్పంచ్ కన్నూరి రాజబాబు, మల్లారం సర్పంచ్ పొట్ల లక్ష్మీ శ్రీకాంత్‌లను కొత్త శ్రీనివాస్ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కిషన్ రెడ్డి, వార్డు మెంబర్ కన్నూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984